# మంత్రి అడ్లూరిని కలిసిన జిల్లా కలెక్టర్

19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 12 జూన్ 2025 | పేజీలు : 8

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 11:** ఇటీవలే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కలెక్టర్ పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రితో జిల్లా కలెక్టర్ చర్చించారు.





## ప్రజల ఆశీర్వాదంతోనే
# మంత్రి పదవి

- -జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతా
- -మీ కుటుంబసభ్యుడిగా ఉండి సేవలందిస్తా
- -రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రి పదవి వరించిందని, జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతానని, మీ కుటుంబ సభ్యు డిగా అందరికి అందుబాటులో ఉండి సేవలందిస్తానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ అన్నారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రానికి రాగా మాజీ మంత్రి జీవన్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ వద్ద మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి మాజీ మంత్రి జీవన్రెడ్డితో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించి, తహసీల్ చౌరస్తా వద్ద రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి టౌన్హాల్కు చేరుకున్నారు. అనంతరం టౌన్ హాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో -2లో

### పోషణతో కూడిన
# విద్యను అందించడమే లక్ష్యం

**-కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 11 :** పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో మండలం లోని దొంతపూర్ గ్రామంలో నిర్వహించిన అమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని, ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రవైట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు మరియు ఆట వస్తువులు, ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు -2లో

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు మంత్రి అడ్లూరిని గజమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యమని, జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేలా కృషి చేస్తానన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి గోళ్ళవాగు, మెడికల్ కాలేజీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతుగా సహకారం అందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అండతోనే తాను కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా ఎదిగానని, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మాజీ చైర్మన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్. గిరి నాగభూషణం, నాయకులు బాలే శంకర్, జుంబరి రాజ్ కుమార్, దుమాల రాజ్‌కుమార్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మున్నూరు కాపు సంఘ నాయకులు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 11 :** ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు పాలకమండలి సభ్యులు బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,నాయకులు కాసెట్టి రాంబాబు, బండారు లక్ష్మణ్, స్తంభంకాడి మహేష్,చుక్క బింరాజ్, చిలువేరి సత్తెన్న, చల్ల రవి,అప్పం మల్లేష్,కాసెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈవిధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్ వాడి కేంద్రంలో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ ప్రారంబించి గంట కొట్టారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ , జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ , సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## అవార్డులు అందజేసినందుకు ధర్మారెడ్డికి కృతజ్ఞతలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11:** వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలకు ముందు తమను గుర్తించి వివిధ శాఖల్లో అవార్డులు అందజేసిన మధు ధర్మ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామా పంచాయతీ పరిధి కి చెందిన ప్రముఖ రైతు సాన రామకృష్ణారెడ్డి, గోదావరిఖని సీనియర్ జర్నలిస్ట్ కే చంద్రశేఖర్ రెడ్డి, ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కు చెందిన జావేద్ , కట్కూరి శంకర్, మహాదేవపూర్ మాజీ ఎంపీపీ బాన్సువాడ రాణి భాయ్ రామారావు, తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ రంగాలలో రాణించిన మాకు ఒక గుర్తింపు సంస్థ ద్వారా అవార్డు స్వీకరించడం ఆనందకరంగా ఉందని పేర్కొన్నారు.అలాగే రానున్న రోజుల్లో వసుంధర విజ్ఞాన వికాస మండలి కి అన్ని విధాల సహకరిస్తామని అన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతోనే మంత్రి పదవి

**మొదటి పేజీ తరువాయి....** కాంగ్రెస్ శ్రేణులు మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ కుమార్ సమర్థవంతంగా పని చేశారని, రాష్ట్ర మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. గత శాసనసభ ఎన్నికల్లో లక్ష్మణ్కుమార్ సాంకేతిక కారణాలతో ఓడించారని, కాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత పాటించాలనే సంకల్పంతో క్యాబినేట్ విస్తరణ చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగానిలిపిందన్నారు. పదేళ్ల నుంచి పార్టీ కోసం కష్టపడి, బిఆర్ఎస్ పార్టీ ఆరచకాలను ఎదిరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలువాలన్నారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అందరి కృషి, ఆశీర్వాదంతోనే తనకు మంత్రి పదవి దక్కిందని, పనిలో నిజాయితీ ఉండి, పార్టీ కోసం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. మీ కుటుంబసభ్యుడి ఉండి అందరికి అందుబాటులో ఉంటూ సేవలంది స్తానన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కష్టాల్లో తోడుగా నిలిచిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సహకారంతోనే ముందుకు సాగుతానని, జీవన్ రెడ్డికి అండగా నిలుస్తానన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, నాయకులు ఆకుల లింగారెడ్డి, కొమిరెడ్డి కరంచంద్, బండ శంకర్, షాకీర్, గాజెంగి నందయ్య, జున్ను రాజేందర్, టి.విజయలక్ష్మి దేవేందర్రెడ్డి, కల్లెపెల్లి దుర్గయ్య, రమేష్ రావు, జలపతి రెడ్డి, మసక్తి రమేష్, చాంద్పోష, మహిపాల్, రమేష్, సిరాజోద్దీన్ మన్సూర్, నిషాంత్రెడ్డి, శైలేందర్ రెడ్డి, ముకస్సర్ అలీ నేహాల్, భూక్య సరళ, గోపి మాధవి, ధార రమేష్ బాబు, గోపి రాజిరెడ్డి, భీరం రాజేష్, నల్ల స్వామిరెడ్డి, బోగ సందీప్, గుండ మధు, నాగేంద్ర, సావన్, రఘువీర్ గౌడ్, ఆద్నాన్, నదీమ్, అతాఉల్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగట్టు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 11 :** కొండపై కొలువైన శ్రీ మత్స్య గిరీంద్రస్వామి ఆలయ అభివృద్ధికి పాటు పడతానని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ చెప్పారు.బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని మత్స్య గిరీంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ శ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేశానని, ఇక ముందు కూడా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కొత్తగట్టు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఎంతో ప్రాశస్త్యం కల కొత్తగట్టు ఆలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై కొత్త పాలకవర్గం దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఇంతకు ముందు ఆయన గోపుర నిర్మాణాల పనులకు భూమి పూజ చేశారు.సమావేశానికి ముందు ఆలయ కార్యనిర్వాహణాధికారి అధికారి కె.సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మన్ గా కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలుగా తాడిచర్ల తిరుపతి, ఎడ్ల తిరుపతి, రామగిరి తిరుమల, కె.రత్నం, కె. లక్ష్మణరావు, ఎం.రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం, ప్రశాంత్ తో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**79 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.29.49 లక్షలు మంజూరు కాగా, ఈ చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్, కోరెం రాజిరెడ్డి, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం,ప్రశాంత్ తో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14న ఓబిసి పోరుబాట పుస్తకావిష్కరణ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11.** ఈనెల 14న ఉదయం 10:30 గంటలకు శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో ఓబిసిల పోరుబాట పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జన అధికార సమితి గౌరవ అధ్యక్షులు చేరాల నారాయణ తెలిపారు. ఈ 'ఓబిసిల పోరుబాట" పుస్తకాన్ని ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ప్రముఖ అడ్వకేట్ రుత్వి రాజ్ సింగ్ పరమార్ లు రచయించారని పేర్కొన్నారు. కావున ఓబిసి వర్గ ప్రముఖులు అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుత ప్రజాప్రతినిధులు నూతన పుస్తక ఆవిష్కరణకు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మన సామాజిక చైతన్యానికి మద్దతు తెలుపుతూ భవిష్యత్ తరాలకు ఓబిసి ఉద్యమ దిశను సూచించే ప్రేరణ అందించగలుగుతామని పేర్కొన్నారు.

## రంగనాథ ఆలయంలో పూజలు చేసిన విజ్జన్న



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11.:** పెద్దపల్లి మండలం బొంపల్లి శ్రీ రంగనాధస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే విజయరమణా రావు నిర్వహించారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో శ్రీ. భూగోదా సమేత శ్రీ. రంగనాధస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో ఆలయంలో ప్రత్యేక పూజలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మమాట-అంగన్వాడీ బాట...!

- స్టడీ మెటీరియల్ అందించాలి
- అంగన్వాడీల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడమే లక్ష్యంగా కార్యాచరణ
- ఈనెల 10 నుంచి 17 వరకు వివిధ కార్యక్రమాల నిర్వహణ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (11) :** అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు, చిన్నారుల ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈనెల 10 నుంచి 17 వరకు 'అమ్మమాట.. అంగన్వాడీ బాట' పేరుతో ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేసింది. స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించి అర్హత గల పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. ఈమేరకు సిబ్బందికి ఆదేశాలు సైతం జారీ చేయగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్,వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఎర్రపుర్,ఇబ్రహింపట్నం,కేశాపుర్ ,కోజన్ కోత్తుర్ 17 గ్రామలలో 38 అంగన్వాడీ కేంద్రలు ఉన్నాయి. వారం రోజులుగా అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వడి టిచర్లు విస్తృతంగా అంగన్వాడీలో అందించే పోషక పదార్థాలు,వసతులు తదితర అంశాలపై భోదిస్తు విధ్యర్థుల సంఖ్య పెంపు కోసం ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు.

**అంగన్వాడీ బాట రోజువారి విదివిదానలు...**

అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ సిబ్బంది కార్యక్రమాన్ని కొనసాగించ నున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కోసం కొనసాగుతున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి అంగన్వాడీలు, సిబ్బంది విద్యార్థుల నమోదు కోసం ఇప్పటికే ఇంటింటికి తిరుగుతున్నారు. ఈక్రమంలో అంగన్వాడీల్లోనూ ప్రవేశాల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొం దించారు. ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. 10న అంగన్వాడీలను అందంగా అలంకరించాలి. చిన్నారులను, వారి తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించి సెల్ఫీలు తీసుకోవాలి, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించాలి. 11న గ్రామాల్లో మూడేళ్లలోపు పిల్లలను గుర్తించాలి. వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా పిల్లల తల్లిదండ్రులకు వివరించాలి. ర్యాలిలు నిర్వహించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను వివరించి ఆ సేవలు పొందేలా వారిని ప్రోత్సహించాలి. అంగన్వాడీ కేంద్రంలో చదువు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాలి. అయిదేళ్లు దాటిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించాలి. 12,13,16 తేదీల్లో..అంగన్వాడీ కేంద్రాల ఆవరణల్లో 'పోషణ వాటిక' (కిచెన్ గార్డెన్లు) అభివృద్ధి చేయాలి. పోషకాహారం గురించి ప్రజలకు వివరించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించి, పరిసరాల్లో మొక్కలు నాటాలి. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులను ఆకట్టుకునేలా తగిన వాతావరణాన్ని కల్పించాలి. 17న చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలి. అలాగే పాఠాలు, టైం టేబుల్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలి.

**అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**శోభరాణి అంగన్వాడీ సుపర్వేజర్ (ఇబ్రహింపట్నం)**



అంగన్వాడీ కేంద్ర లలో విద్యార్థుల నమోదు కోసం ఈనెల 10నుంచి 17 వరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలు తెరుచుకున్న తరుణంలో ఉపాధ్యాయులు, సిబ్బంది బడిబాట కార్యక్రమంలో పాల్గొంటు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

## మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11:** ఇటీవలే రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వాటి పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని,అందరం సమన్వయం తో పని చేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు ఎండి. వకీల్, ఆనంద రావు, అమరేందర్ రెడ్డి, అరుణ, నాయకులు అమర్నాథ్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, మమత, రాజేందర్, రవికుమార్, సుగుణకర్, మధుకర్, భువనేశ్వర్, ప్రమోద్, నారాయణ,



వినోద్, గణేష్, రవి, నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పది వేల విరాళం

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 11 :** తుమ్మెనాల గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన చిటనోజు సందీప్,సాగరిక దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులపై ప్రేమ అభిమానంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై తమ వంతుగా 10000 రూపాయలు విరాళంగా అందజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్టనోజు



సందీప్ సాగరికల మాదిరిగా గ్రామస్తులు ముందుకు వచ్చి పాఠశాల మౌలిక వసతులు మరింత పెంచి ప్రభుత్వ పాఠశాల బలవపేతానికి అందరం కంకణం కట్టుకోవాలని తెలియజేశారు. సందీప్ సాగరిక దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, కిరణ్ మరియు పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు అయిన ఆకుబత్తిని తిరుపతి, ముత్తినేని మల్లేష్, అప్పాల మల్లేష్, బత్తిని రాజన్న, వెలుముల మల్లేష్, పులి చంద్రయ్య, యాదగిరి గంగమల్లు, ముత్తినేని రాజశేఖర్,చలపతి,సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్‌ను సన్మాణించిన బర్దిపూర్ గ్రామస్తులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని బర్దిపుర్ గ్రామంలో ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ బర్దివారం భు భారతి పరిశీలనకు రాగ అయనను గ్రామస్తులు, పలు పార్టీ లకు చెందిన నాయకులు తహశీల్దార్ వరప్రసాద్ ను వేరు వేరుగా శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సంఘం సాగర్,సోంతి మెహన్ యెగి,భింకర్ అఖిల్,రాము,కరిపె సాగర్,సధనదం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపిన ఖుతుబొద్దిన్ పాషా



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 11 :** నూతనంగా తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా ఈ సందర్భంగా కుతుబుద్దీన్ పాషా మాట్లాడుతూ ప్రజల కొరకు అ హర్నిశలు పనిచేస్తున్నటువంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, జగిత్యాల జిల్లాకు మంత్రి పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు కి ధన్యవాదాలు తెలిపారు.

## డెవలప్మెంట్ వర్క్ సీసీ రోడ్డు పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 11 :** అడిషనల్ కలెక్టర్ & మెట్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లతా మున్సిపాలిటీ లోని ఎనిమిదవ వార్డు మరియు19వ వార్డులలో చేపడుతున్న డెవలప్మెంట్ వర్క్ సీసీ రోడ్డు పనులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ , శేఖర్ ,సృజన్, కాంట్రాక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

## మడేలేశ్వర ఆలయంలో చోరీ

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 11 :** జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద గల మడలేశ్వరస్వామిఆలయంలో మంగళవారం రాత్రిచోరీ జరిగింది. ఆలయ కమిటి సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఆలయ అర్చకులు ఆలయం తెరవడానికి వెళ్లగా ఆలయ తాళాలు పగులగోట్టి ఉండడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. మంగళ వారం రాత్రి దుండగులు ఆలయ తాళాలు పగులగొట్టి అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ**



**చురకలు విలేకరి, గొల్లపల్లి,జూన్ 11 :** రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని రాష్ట్ర మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.మంత్రిగా మొదటిసారి గొల్లపల్లికి విచ్చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గొల్లపల్లి మండలంలో 371 ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి లబ్ధి దారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు.ఇప్పుడు ఇచ్చిన మంజూరు పత్రాలు కాకుండా మరో నిరుపేదలు కూడా ఎన్నో నిర్మించాల నుకుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడు తూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మించుకుంటేనే డబ్బులు వస్తాయని తెలిపారు.ఇల్లు దశలవారీగా నిర్మించు కున్నట్లయితే ప్రతి సోమవారం బ్యాంక్ ఖాతాలో డబ్బులు నిజమైతాయని తెలిపారు. మండలంలోని అబ్బాపూర్ గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి 81ఇండ్లు మంజూరు చేశామ న్నారు.కానీ అందులో 10 ఏళ్ళు మాత్రమే నిర్మాణం జరుగుతున్నాయని మిగతవి జరగట్లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, తాసిల్దార్ వరంద న్, ఎంపీడీవో రామ్ రెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, రాజిరెడ్డి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 11 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వివిధ సిబ్బందికి వేరువేరు రకాల ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది (స్కావెంజర్) లకు ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా రాయి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జమున దేవి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు మొత్తం బోధనాభ్యసనకు అనుకూలంగా ఉండడమనేది కేవలం పాఠశాల స్వచ్ఛంగా ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుందని, అట్టి ప్రధానమైన బాధ్యతను స్కావెంజర్లు నిర్వర్తిస్తున్నారన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ఈ సమయంలో పాఠశాల పున ప్రారంభం అవుతున్న దృష్ట్యా స్కావెంజర్‌లు మరింతగా తమ బాధ్యతను పెంపొందించుకొని పాఠశాలను మరియు పరిసరాలను స్వచ్ఛగా ఉంచాలని, తద్వారా విద్యార్థులకు ఏ విధమైన వ్యాధులు ప్రబలకుండా నివారించినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ రాయి శ్రీనివాస్ స్వచ్ఛత, పరిశుభ్రత, పారిశుద్ధ్యం అనే అంశాలలో వివిధ పద్ధతులు మరియు స్కావెంజర్ లు పాటించవలసిన విధివిధానాలను వివరించారు. మండల విద్యాశాఖ పరిధిలోని అన్నిపాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పైన శిక్షణ ఇచ్చి ఈ విద్యాసంవత్సరం లో సాధించబోయే అభ్యసన సామర్థ్యాలు, పెట్టుకోవలసిన టార్గెట్ లు అనే దానిపై ఎంఎన్ఓ చెరుకు రాజన్న అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల రూరల్ సిఐ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్‌గా దామెర సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్, జగిత్యాల టౌన్ సీఐల బదిలీలు జరుగగా రూరల్ సిఐగా ఉన్న వై.కృష్ణారెడ్డి స్థానం లో సుధాకర్ కు పోస్టింగ్ ఇవ్వగా బుధవారం ఛార్జీ తీసుకున్నారు. అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను సీఐ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## పోషణతో కూడిన విద్యే లక్ష్యం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 11 :** పోషణతో కూడిన విద్య లక్ష్యంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మెట్ల చిట్టాపూర్, తండాలతో పాటు ఆయా గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడి కి పంపించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు పిల్లల తల్లుల సమక్షంలో పిల్లలతో ఆక్టివిటీస్ చేయించి పిల్లలకు,తల్లులకు ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభించారు.పోషణతో కూడిన విద్య ను అందించడం ఐసిడిఎస్ ముఖ్య ఉద్దేశం అని తల్లులకు వివరించి పిల్లలకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ కార్యక్రమాలలో సూపర్ వైజర్ షమీం సుల్తానా,అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**-జిల్లా విద్యాధికారి కె.రాము**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 11 :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉంటుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. బుధవారం ధర్మపురి మండలంలోని కమలాపూర్,నక్కలపెట్, దోనూరు, గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరుగుతుందని మరియు అర్హత కలిగిన, అనుభవజులైన ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగాపాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ సీతాలక్ష్మి, నక్కలపెట్ ప్రధానోపాధ్యాయులు గాదె శ్రీనివాస్,కమలపూర్ పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,ఆసిఫ్,రాజేష్,ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ గ్రామ పెద్దలు వెల్మల సతీష్,కుమ్మరి తిరుపతి,కుమ్మరి.రవి, ఒడ్డేటి భూమయ్య,,ఒడ్డేటి నరేష్,సత్తంశెట్టి అనిల్,కుమ్మరి రాజన్న,ఆకుల ప్రసాద్ సి ఆర్ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట- అంగన్వాడి బడిబాట



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 11 :** వేంపేట్ గ్రామంలోనే అంగన్వాడి బడి ఆధ్వర్యంలో అమ్మ మాట– అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహిళా సంఘం సభ్యులు, సిఏలు, ఐకెపి సూపర్వైజర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ వేంపేట్ గ్రామంలోని రాలి తీయడం జరిగింది. మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి అంగన్వాడికి రావాలని కోరడం జరిగింది.

## మంత్రి అడ్లురిని సన్మానించిన ఇబ్రహీంపట్నం మండల నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (11) :** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా నియామకమైన మంత్రి అడ్లురి లక్ష్మన్ ను బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి లక్ష్మన్ ను జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు ,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువాడి నరసింగరావు సమక్షంలో మంత్రికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మెర్తాడి గంగారెడ్డి,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్గా పెరుక కరుణాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఇటీవలే జరిగిన బదిలీల్లో జగిత్యాల సీఐగా పని చేస్తున్న ఎస్. వేణుగోపాల్ బదిలీ కాగా ఆయన స్థానంలో జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ పెరుక కరుణాకర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.

## మాజీ మంత్రిని కలిపిన విప్ ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం జగిత్యాలలో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డితో విప్ ఆది శ్రీనివాస్ తేనేటి విందులో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి మారు 'మూల' స్తంభం

**-అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 'అభయహస్తం'**
**-శ్రీధర్ అన్న బాటలో "శీనన్న"**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ప్రజా జూన్ 11 :** అన్నకు తోడు కాంగ్రెస్ పార్టీకి చేదోడు...అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్నకు అండగా ఉంటూ తూర్పు మారుమూల మంథని నియోజకవర్గంలో నియోజకవర్గం లో తనదైన శైలిలో యువతతో కలిసి ముమ్మర ప్రచారంలో నిమగ్నమయ్యారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సొంత ఎన్నికల్లాగా నియోజకవర్గంలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు అతడే శీను బాబు.ఆ ఫలితానికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తింపు ఇచ్చి కీలక పదవి అప్పగించింది. పదవి లేని సమయంలోనే ఎంతో చురుకుగా వ్యవహరించి మంథని నియోజకవర్గం లో శ్రీధర్ బాబుకు 33 వేల మెజార్టీ రాగా అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి అభ్యర్థి వంశీకృష్ణకు మంథని నియోజకవర్గంలో 53 వేల మెజార్టీ వచ్చింది.దీంట్లో శ్రీధర్ బాబుతో పాటు శీను బాబు కీలక పాత్ర వహించారు. కాగా అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే ఒక్క ఫోన్ కాల్ చాలు అతనికి చేస్తే అక్కడికి వాలిపోయి వారి బాగోగులు చూసుకొని వైద్యులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేలా ఆయన డాక్టర్లకు సూచిస్తారు.ఆయనతోపాటు అతని వద్ద ఉండే చూడుకైనా కార్యకర్తలు సైతం నియోజకవర్గంలోని ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటారు. వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాను ఒక సైనికుడు. కార్యకర్తలా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారు. తన కుటుంబం గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉంటూ తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి "ఆంధ్రప్రదేశ్ స్పీకర్గా పనిచేసిన,ఆయన మరణ అనంతరం అన్న శ్రీధర్‌బాబు గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాల్లో ణిస్తూ ప్రభుత్వంలో ముఖ్య పాత్ర పోషిస్తూ రాష్ట్ర మంత్రి గా కొనసాగుతున్న... ఎలాంటి గర్వం, అహంకారం. లేకుండా ఒక సామాన్య కార్యకర్తల, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోతూ మహిళలకు అన్నల, తమ్ముడిలా,ఒక కొడుకులా... సామాన్యుడిలా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ.. మంథని నియోజక వర్గంలో అన్న శ్రీధర్ బాబు గెలుపులో లక్ష్మ ణునిలా.... భాగమై కష్టపడ్డ తమ్ముడే దుద్దిళ్ల శ్రీను బాబు... శ్రీను బాబు సేవలను స్వ యంగా గుర్తించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అభిష్టానం తెలంగాలు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల అన్నకు తమ్ముడిగా శ్రీను బాబు కు గుర్తింపు అభించింది.

**పదవులు ముఖ్యం కాదు.. ప్రజాసేవలో మా కుటుంబంపనిచేస్తుంది : పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

తమకు పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవలోనే తమ కుటుంబం పనిచేస్తుందని టీ. పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. తమకు పదవులు కొత్త కాదని, తమ కుటుం గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవలోనే ఉందని, ఇక కూడా ఉంటుం దని, మంథని నియోజక వర్గ ప్రజల ఆర్వాణాలు తమ కుటుంబానికి శ్రీరామరక్ష అని శ్రీనుబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ అధిష్టానం గుర్తింపు ఇస్తుందని , పార్టీలో నిరంతరం కష్ట పడుతున్న వారికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీనుబాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలో కాకుం డా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కూడా మరిం త బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని, అధిష్టానం నాపై పెట్టుకున్న సమ్మకం వమ్ము చేయకుండా తన వంతుగా కష్టపడతా సని శ్రీను బాబు తెలిపారు. తన నియమాగా నికి కృషి చేసిన కాంగ్రెస్ అధిష్టానానికి మంథని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తన దైవం అయిన అన్న శ్రీధర్. బాబుకు శ్రీనుబాబు ధన్యవాదాలు తెలిపా రు. శ్రీనంబాబు నియామకంతో మంథనిని యోజకవర్గం లోనే కాకుండా జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు తీసుకున్నారు.కాదా మంథనితో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్న శీను బాబుకు పిసిసి ప్రధాన కార్యదర్శి రావడంతో మంథని నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యకర్తలు ఆనందాల మధ్య శీను బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# స్ఫూర్తి అవార్డు అందుకున్న నల్లవెల్లి శంకర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 11 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి అవార్డును అందుకున్నారు.ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి 32 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందుకున్నారు.నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అధ్యక్షుడైన సాన రామకృష్ణారెడ్డి తో కలిసి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొని మంచి గుర్తింపు పొందారు. దీంతో హైదరాబాదులోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్లో స్ఫూర్తి అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి ,దేవీ లక్ష్మీనరసయ్య, సాన రామకృష్ణారెడ్డి కట్కు రే శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట



**చురకలు విలేఖరి,కరీంనగర్ జూన్ 11 :** కోతిరాంపూర్ టు అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముందుగా సెంటర్ ను శుభ్రపరచి తోరణాలు బెలూన్స్ తో అలంకరించి ప్రీస్కూల్ కు సంబంధించిన మెటీరియల్ డిస్ప్లే చేయడం జరిగింది 30 నెలలు నిండిన పిల్లలందరినీ ఆహ్వానించి ప్రీ స్కూల్ విద్య గురించి తెలుపుతూ సెల్ఫీ ఫ్రేమ్ బెలూన్స్ తో అలంకరించి పిల్లలు తల్లులతో సెల్ఫీ తీయడమైనది ఈ కార్యక్రమంలో కోతి రాంపూర్ సెక్టార్ సూపర్వైజర్ విజయ మేడంగారు పిల్లల అంగన్వాడి విద్య గురించి వివరించడం జరిగింది ప్రైవేటుకు వెళ్తే ఖర్చుతో కూడిన విద్య నిర్బంధ విద్య ఉంటుందని అంగన్వాడి స్కూళ్లలో స్వేచ్ఛ ఆటలతో విద్య ఉంటుందని మరియు మంచి పౌష్టికాహారం పిల్లలకు అందుతుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పిల్లలు తల్లులు కిషోర్ బాలికలు అంగన్వాడీ టీచర్ కే శ్యామల ఆయా నాగలక్ష్మి పాల్గొనడం అయినది.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శీనుబాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 11 :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శీను బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గుప్తా జన్మదిన సందర్భంగా శీను బాబు బాలాజీ తో కేక్ కట్ చేసి ఆయనకు స్వీట్ తినిపించారు. అనంతరం శీను బాబు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శాలువతో సత్కరించి పువ్వుల బోకే అందించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డరాణి పాల్గొన్నారు.

# మున్సిపల్ డివిజన్లను శాస్త్రీయంగా పునర్విభజించండి

**-26,28,34,36,43,44, 45,47,54 డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియలో లోటుపాట్లను సరిదిద్దండి**
**-ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అహ్మద్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 11 :** మున్సిపల్ డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఈ ప్రక్రియలో చాలావరకు లోటుపాట్లు చోటు చేసుకున్నయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం ఆర్డిఓ మహేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, ఆమె ఆదేశాల మేరకు ఆర్డిఓకు ఎంఐఎం పార్టీ పక్షాన తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆర్డిఓకు ఈవినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం తో, చాలావరకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సదరు అధికారుల అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్ తో మరొక డివిజన్‌కు, సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు.దళితులు ముస్లింలు,కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు లోప బహిష్టంగా అధికారులు కుట్రలు పన్నుతున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. ఎవరి కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలకు ఈ అంశాన్ని పరిశీలిస్తే బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. 26,28, 34, 36, 54, 45, 47, 43, 44 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ధి చేకూర్చే ఉద్దేశం తప్ప మరొకటి లేదన్నారు. డివిజన్ల పునర్విభజనపై హైకమాండ్ ఆదేశాలతో అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోధని పేర్కొన్నారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లను కలుస్తామని, డివిజన్ల పునర్విభజన పై జరిగిన లోటుపాట్లను వివరిస్తామని, తమ డివిజన్లకు సంబంధించిన అభ్యంతరాలను, పూర్వపరాలను వెల్లడించి, వినతి పత్రాలను అందజేస్తామన్నారు.

# రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లి విరవాలి

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 11 :** విస్తారమైన వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు నిండి రైతన్నల భూముల్లో సమృద్ధిగా పంటలు పండి వారు సంతోషంగా ఉండి అన్నదాతల ఇంట పండుగ వాతావరణం నెలకొనాలని సమాఖ్య తరఫున ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాతలకు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు శుభాకాంక్షలు తెలిపారు. రైతు పది వేళ్ళు మట్టిలోకి పోతేనే మన ఐదు వేళ్ళు నోటిలోకి వెళుతున్నాయని , రైతు సంతోషంగా ఉంటేనే భారతమాత ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉంటుందని పోలాడి రామారావు పేర్కొన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం పెరిగిపోతున్న నేపథ్యంలో రైతులకు ఇప్పుడున్న గిట్టు బాటు ధరను అన్ని పంటలకు మరింత గా పెంచాలని, ఎరువులకు,క్రిమి సంహారక మందులకు యంత్ర పరికరాలకు విరివిగా సబ్సిడీలు సకాలంలో అందించాలని ,50 ఏళ్లు



నిండిన రైతన్నలకు నెలకు 5 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రైతు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించే వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతులకు 25 లక్షల వైద్య ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని, పంటల పెట్టుబడి సహాయాన్ని ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున 10 ఎకరాల వరకు కట్ ఆఫ్ గా నిర్ణయించి రైతులకు పంట సాగు సమయంలో సకాలంలోఅందించాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు గ్రామాన్ని యూనిట్గా పరిగణించి ఎకరాకు 25 వేల రూపాయల పరిహారాన్ని తక్షణమే అందించాలని, రైతుల కళ్ళాల్లోనే నేరుగా ప్రభుత్వమే మద్దతు ధరతో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరిపి 48 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో నగదు జమచేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. తమ పంట పొలాల్లో గతంలోని మూస సాగు విధానాలకు స్వస్తిపలికి వాతావరణ మార్పులకనుగుణంగా అధునాతన సేంద్రియ,ఆర్గానిక్ వ్యవసాయం విధానాలను రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రామారావు కోరారు.రైతులకు తమ ప్రైవేట్ అప్పులను తీర్చుకోవడానికి బ్యాంకుల నుండి ఋణాలు తీసుకునే అవకాశం ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు .దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని పారిశ్రామీకీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులను చిన్న చూపు చూడడం దురదృష్టకరమని పోలాడి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండి పోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నా యని ఇది శుభ పరిణామమని అన్నారు.జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం,ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధన ,దీర్ఘ కాలిక దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు.అన్నదాత సుఖీ భవ అంటూ అన్నదాలందరికి నేడు ఏరువాక పౌర్ణమిసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పోలాడి రామారావు ప్రకటించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 11 :** మేడిగడ్డ బ్యారేజ్ బాధితులను అండగా ఉంటానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఆయన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని భూపాలపల్లి జిల్లా మహాదేవ మండలం అంబటిపల్లి లో మేడిగడ్డ బ్యారేజ్ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం తరఫున మాట్లాడి మీ కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన వాలీబాల్ సమ్మర్ క్యాంపు

**-శరీర దారుఢ్యం కు క్రీడలు దోహదం**

**-హెచ్ఎం బొలగం శ్రీనివాస్**

**చురకలు విలేఖరి, కరీంనగర్ జూన్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మే 1 నుండి ప్రారంభమైన వాలీబాల్ సమ్మర్‌క్యాంపులో ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొంటూ విజయవంతం చేశారు.వేసవి సెలవుల ను వినియోగించుకుని వివిధ క్రీడాంశాలలో శిక్షణలో రాటుదేలే విధంగా రాష్ట్రక్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్), జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ సమ్మర్ క్యాంపు విలాసాగర్ జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించారు .ఈ శిబిరంలో వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది పైగా విద్యార్థులు పాల్గొని తమ క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పంతం ప్రభాకర్ ద్వారా క్రీడా మెలకువలు నేర్చుకున్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ మా గ్రామంలో వాలీబాల్ క్రీడా పట్ల ఎంతగానో ఆసక్తి చూపుతామని,దాన్ని ప్రోత్సహించేవారు లేక తమ క్రీడ మరుగున పడిందని, ఆలాంటి సమయంలో మట్టిలో మాణిక్యాలుగా క్రీడాకారులు మిగిలి పోకుండా ప్రభుత్వం ఇలాంటి క్యాంపుల ను నిర్వహించి మంచి శిక్షకులను పంతం ప్రభాకర్ లాంటి నైపుణ్యం కలిగిన వారిని శిక్షణ ఇచ్చె వారు మా గ్రామంలో ఉండటం తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు .బుధవారం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే సంవత్సరంలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో మన విలాసాగర్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతి స్థాయిలో పాల్గొనాలని కోరారు.క్రీడా సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు ఉన్నత విద్యలో, ఉద్యోగరీత్యా రిజర్వేషన్ ఉంటుందని, అందరికన్నా ముందుగా ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన కోరారు. మానసిక, శారీరక దారుఢ్యం,ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాలను నిత్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సదుపాయాలను, అల్పాహారం అందజేశారు. హెచ్ఎం బోలగం శ్రీనివాసు,ఫిజికల్ డైరెక్టర్ పంతం ప్రభాకర్‌లను ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు గ్రామంలో నిర్వహిస్తూ క్రీడా గ్రామముగా విలాసాగర్ ను తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరారు.

## గ్రామాలలో బడిబాట



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి, కోమటికొండాపూర్,వర్షకొండ, డబ్బ,అమ్మక్కపేట్, ఎర్రాపూర్,ఇబ్రహింపట్నం,కేశాపూర్ ,కోజన్ కొత్తూర్ గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లా ఉపాధ్యాయులు బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నరు. పాఠశాల లలో ఉండే మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై విద్యర్థుల సంఖ్య పెంపు కు కృషి చేస్తున్నారు.గురువారం పాఠశాల లు ప్రారంభం కాన్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

**-మంథని ఆర్ డి ఓ సురేష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11 :** భూ సమస్యల తో ఉన్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టంతో ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని మంథని ఆర్డీఓ అన్నారు.బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధి రాజాపూర్ గ్రామంలో భూభారతి సదస్సు తహసీల్దార్ ముస్కాల వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు.అలాగే ఈ సదస్సులో 82 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భూమి యజమానికి అప్పీలు చేసుకునేందుకు కొత్తగా అప్పీలు వ్యవస్థను ఏర్పాటు చేసింది. తహసీల్దార్లు జారీచేసే పాసు పుస్తకాల్లో లేదా భూ మి పై ప్రజలెవరికైనా అభ్యంతరాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ)కి అప్పీలు చేసుకునేందుకు భూ భారతి చట్టంలో సెక్షన్ 15, నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది అని పేర్కొన్నారు.[5] రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ) ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ లకు రెండో దశలో అప్పీలు చేసుకోనేందుకు అవకాశం కల్పించింది అని ఆర్డీఓ అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓ చేసిన మ్యుటేషన్లపై లేదా రెవెన్యూ డివిజనల్ అధికారిఆర్డీఓ చేసిన సాదా బైనామాల క్రమబద్దీ కరణ పై ఎవరికైనా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ లకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చే తీర్పుపై అభ్యంతరాలంటే భూమి ట్రైబ్యునల్లో కూడా అప్పీలు చేసుకోనేందుకు అవకాశం కల్పించింది అన్నారు. భూమి యజమాని రూ.300 రుసుం చెల్లించి దరఖాస్తు చేస్తే పట్టాదారు పాసుపుస్తకు జారీ చేస్తారు అన్నారు. భూమి యజమాని లైసెన్స్ డ్ సర్వేయర్ సర్వే చేయించుకొని పటం తయారు చేయించుకోవాలి పేర్కొన్నారు. మండల సర్వేయర్ దాన్ని పరిశీలించిన తర్వాత పట్టాదారు పాసు పుస్తకాలలో పటాన్ని నమోదు చేస్తారు స్పష్టం చేశారు. సాదా బైనామాల క్రమబద్దీకరణకు ధరణి చట్టంలో ఎలాంటి నిబంధన లేదు. దీనివల్ల వాటి హైకోర్టు స్టే విధించింది అన్నారు. ఈ సదస్సులో , ఆర్ ఐ ప్రవంతి,సీనియర్ అసిస్టెంట్ సతీష్, ఏ ఎస్ ఒ ఖ లీల్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్లు గోస్కుల రజిత, శ్రీనివాస్ , రంజిత్ రాజేందర్ రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్ కట్ట కుమార్ ధరణి ఆపరేటర్ ప్రదీప్ మీసేవ ఆపరేటర్ తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి ద్వార భూ సమస్యలు సత్వర పరిష్కారం

**-వర్షకొండ గ్రామంలో రెవెన్యూ సదస్సును పరిశీలనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ పిఎస్ లత**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (11) :** భూ భారతి ధ్వార భూ సమస్యలు సత్వర పరిష్కారం లభిస్తుందని గ్రామాల్లో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులను గ్రామాల్లోని రైతులు సమస్యల పట్ల సిబ్బందికి దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పిఎస్ లతా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భుమి సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని సాదబైనమ, భూమి సవరణ, తప్పులు ఒప్పులు ఉంటే క్రమబద్ధీకరించుకునేందుకు, భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని సుచించారు. రైతులనుండి పలు అంశాలపై అభిప్రాయాలను సేకరించారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. దరఖాస్తును బట్టి సమస్య పరిష్కారం అవుతోదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 11 :** అపరిష్కృతంగా మిగిలి పోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక-లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా




పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, ఉపేక్షిస్తే, అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగుల పై కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు. వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని, ఇంజనీర్లు, సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు. రైతులు, వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోకల్ కోర్టు లో ఒక్క పిర్యాదు కూడా నమోదు కాలేదని, భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు ల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్, జగిత్యాల ఎస్ఈ సాలియా నాయక్, మెటుపల్లి డిఈ గంగారాం, ఏడీఈ లు మనోహర్, రఘుపతి, ఏఈలు రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్, మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మూడు సెక్షన్ల వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాల పారిశుద్ధ్య సహాయకులకు శిక్షణ



**చురకలు విలేకరి,కోరుట్ల, జూన్11 :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమి కోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు. అల్లమియ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం కాబట్టి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్ర ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ. శ్రీనివాస్,నల్ల భూమయ్య, కృష్ణ మోహన్ రావు,ఆర్.పి శ్రావణ్,సి.ఆర్.పిలు పి.గంగాధర్, జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం

**-మంత్రి అడ్లూరి హామీ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 11 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం చామనపెల్లి గ్రామంలో మంగళవారంప్రమాద వశాత్తు విద్యుదాఘాతంతో 52 గొర్రెలు మృతి చెందగా విషయం తెలిసి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి గొర్రెల కాపరి కుటుంబాలను బుధవారం కలిసి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. గొర్రెలు మృతిచెంది తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటాన ని మంత్రి అడ్లూరి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన పిఆర్టీయు నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 11 :** మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురి కి తొలిసారిగా విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్కను అందించి శాలవ తో సన్మానించి అభినందనలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ నాయకులు వేణుగోపాలరావు, గణేష్, వంశీ, శివ ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఏవోకు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 11 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్ను బుధవారం మిస్టర్ తెలంగాణ సయ్యద్ షహ్వార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి అడ్లూరికి సన్మానం




**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 11 :** తెలంగాణ రాష్ట్ర నూతన క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు బుధవారం జిల్లాలో సన్మాన కార్యక్రమం చేపట్టగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి రావడం ఎంతో సంతోషమని కొనియాడారు.

## అడ్లురి లక్ష్మణ్‌కుమార్ కలిసిన మాజీ ఎంపీపీ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (11) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలోబుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మెట్ట్ పల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి,నల్ల రమేష్,వాల్గొట్ నరేష్, సింగని మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

**-జిల్లా కలెక్టర్లు కోరిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి జూన్ 11.** పెద్దపెల్లి జిల్లాలోనీ వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు కోరారు. బుధవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింత



కింది చంద్రమొగిలి, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్, జర్నలిస్టులో ఎండి గౌస్ బాషా, ఎండి ఇబ్రహీంలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు వివిధ దినపత్రికలు, ఎలక్ట్రాని క్ మీడియాలో పని చేస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాగా పని చేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో సతమతం అవుతున్నారని, అందరిలాగే ప్రైవేటు పాఠశాలలను తమ పిల్లలను చదివించేందుకు ఫీజుల భారం మోయాల్సి వస్తున్నదని, మానవతా దృక్పథంతో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించే విధంగా ఆయా విద్యాసంస్థలకు జిల్లా విద్యాశాఖ ద్వారా ఇతరులు జారీ చేయించాలని కోరారు. గతంలో పలుసార్లు ప్రైవేటు విద్యాసం స్థల్లో రాయితీ కల్పించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన అంశాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై సానుకూ లంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తప్ప కుండా తమ విజ్ఞప్తిని పరిశీలించి రాయి తీ కల్పించే విధంగా చూస్తానని చెప్పా రు. అలాగే జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో అసిస్టెంట్ డైరెక్టర్ శారద ను కలిసే వినతిపత్రం అందజేశారు.

# టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11.** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని దొంగతుర్తి గ్రామానికి చెందిన టి జి పి ఏ జిల్లా నాయకులు కాల్వ కుమార్ తండ్రి ఇటీవల గుండె పోటుతో మరణించగా బుధవారం తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్(టి జి పి ఏ )రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు స్వగ్రామం ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు టి జి పి ఏ కుటుంబం అండగా ఉంటుందని బరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా నాయకులు మరియు మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల పేరెంట్స్ కమిటి మాజీ చైర్మన్ సంచు మల్లేశం, పేరెంట్ ఆవుల రమేశ్ లు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో రోగులకు భద్రత ఇబ్బందులు కలగకుండా చూడాలి

## గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) జూన్ 11.** ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు సింగరేణి ఆస్పత్రుల్లో రోగులకు భద్రత ఇబ్బందులు కలగకుండా చూడాలి అని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. బుధవారంప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల కాలంగా జరుగుతున్న దారుణాలు... కలకలాలపై పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆసుపత్రిలో కొరవడుతున్న భద్రతపై పోలీస్ శాఖ ఫోకస్ చేసింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలను మాయం చేయడంతో పాటు ఇతరత భద్రత చర్యల్లో జరుగుతున్న లోపాలను అరికట్టే దిశగా పోలీస్ శాఖ కుస్తీ పడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు కొరవడుతున్న భద్రతతో పాటు వైద్య సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను ఛేదించే విషయంపై ముందస్తు చర్యలను చేపట్టే కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున తనిఖీలు నిర్వహించారు. బుధవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్రత ముందస్తు చర్యలను ఎసిపి మడత రమేష్, గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి పోలీస్ సిబ్బందితో పర్యవేక్షణ చేశారు. అదేవిధంగా పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో భద్రత చర్యలను కూడా పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేశారు.ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సీసీ కెమెరాల నిర్వహణ సక్రమంగా కొనసాగుతుందా లేదా అన్న విషయాలపై ఎసిపి మడత రమేష్ క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులు వాటి సంఖ్య అక్కడున్న రోగులు ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది వైద్య అధికారులకు సంబంధించిన సమాచారాన్ని పోలీసు అధికారులు స్పష్టంగా తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి అసౌకరంగా లేకుండా భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యతపై పోలీసు అధికారులు వైద్యులకు సూచనలు చేశారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో భద్రత చర్యలను పర్యవేక్షించడంతోపాటు అక్కడ సీసీ కెమెరాల నిర్వహణ సక్రమంగా ఉందా లేదా అన్న విషయాన్ని కూడా ఏసిపి రమేష్ స్వయంగా పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్త చర్లపై సింగరేణి వైద్య అధికారులకు స్పష్టంగా సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ విభాగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. సెక్యూరిటీ విభాగం నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే వారిని ఎప్పటికప్పుడు గమనించాలని నిఘా పెట్టాలన్నారు. అనుమానస్పదంగా ఉన్న వారిపై ప్రత్యేక నిఘ పెడుతూ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని సెక్యూరిటీ విభాగంతో పాటు వైద్య అధికారులకు సూచనలు చేశారుఅదేవిధంగా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది వైద్య అధికారులకు కూడా భద్రత రక్షణ విషయాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయని పరిపూర్ణంగా సంబంధిత అధికారుల నుండి ఏసీపి మడత రమేష్ ఆరా తీశారు ఇటీవల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి భద్రత రక్షణ విషయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా తాము ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఏసిపి రమేష్ తెలిపారు.

# నేడు పలు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యా ప్రారంభం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 11. కమాన్ పూర్ మండలంలోని మూడు పాఠశాలలో ప్రీ ప్రీ ప్రైమరీ విద్య సంవత్సరం గురువారం ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా భివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రజల కోరిక మేరకు 210 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను అధికారికంగా ప్రారంభించడం ఎంతో గొప్ప విషయం. ఇందులో భాగంగాపెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలంలో మండల ప్రాథమిక పాఠశాల రాజాపూర్, మండల ప్రాథమికోన్నత పాఠశాల నాగారం ,మరియు మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం కమాన్ పూర్ లో గురువారం



అధికారికంగా ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం కాబోతున్నవి.అనేక సంవత్సరాలుగా మన రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ, ఎల్ కేజీ మరియు యూకేజీ తరగతులు నిర్వహించబడుతున్నవి. అందువలన తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను మూడు సంవత్సరాల వయసు నుండే ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకుని పంపడం జరుగుతుంది. అందువలన ప్రభుత్వ పాఠశాల వైపు ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకోవడానికి చాలామంది తల్లిదండ్రులు నిరాశక్తితో చూపిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభిస్తున్న క్రమంలో రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపితం అవుతాయని ఉపాధ్యాయులు కూడా ఆశిస్తున్నారు .ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు కూడా ఉపయోగించుకొని వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని విద్యా అభిమానులు కోరుతున్నారు. రామగిరి మండలంలో కల్వచర్ల, సెంటినరీ కాలనీ, బేగంపేట , బార్వట్పల్లి, చందనాపూర్ వెంకట్రావు పల్లి నరసింహపురం ప్రాథమిక పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ మరియు యూకేజీ పూర్వ ప్రాథమిక విద్య తరగతులు ప్రారంభం అవుతున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపుల నిర్వహణ

**చురకలు ప్రతిని కమాన్ పూర్ జూన్ 11.**ఈనెల 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో పీఎం జన్ మాన్, డిఏజేజియూఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డిఏజేజియూఏ ( దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందన్నారు. పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల



ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్, హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని, 102 వాహనాల వినియోగం పరిశీలించాలన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పోడు భూముల కింద పట్టాలు జారీ చేసిన లబ్ధిదారులతో కూడా ఆ రోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం పై అవగాహన కల్పిం చాలని అన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.